بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 04 July 2025 (Telugu)

## మక్కా విజయ యుద్ధం నేపథ్యంలో
## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 04.07.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రే) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

మక్కా విజయ నేపథ్యంలో మక్కాలో ప్రవేశించు సంఘటనలు గత ఖుత్బాలో ప్రస్తావించబడెను. దాని మరిన్ని వివరాలు ఇట్లు గలవు. ఇబ్నె ఇస్‌హాక్ ఇట్లు వ్రాసెను. వైభవోపేతమైన దేవుని సైన్యాలను తిలకించిన తర్వాత అబూసుఫ్యాన్ తిరిగి మక్కా చేరుకొనెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్లటి దుస్తులలో నున్న బృందంతో కలిసి వచ్చిరి. ఇబ్నె సాద్ ఇట్లు వ్రాసిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఆడ ఒంటె ఖస్వా మీద హ|జ్రత్ అబూబకర్ (రజి), హ|జ్రత్ ఉసైద్ బిన్ హుజైర్ (రజి) మధ్య కూర్చొని ఉండిరి. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్ ఫత్‌హ్ అధ్యాయం పఠిస్తుండిరి. వారు స.అ.స. మక్కాలో ప్రవేశించినప్పుడు ప్రజలు వారి స.అ.స.ను దర్శించుటకు చేరుకొనిరి, నిరాడంబరత వలన వారి స.అ.స. తల ఒంటె పల్లకికి తాకుతుండెను. వారు స.అ.స. నల్లటి తల పాగ ధరించి ఉండిరి, వారి జెండా కూడ నల్లగానే ఉండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదాలు చదువుతుండిరి.

اَللّٰهُمَّ إِنَّ الْعَيْشَ عَيْشُ الْآخِرَةِ

అనగా ఓ అల్లాహ్! పరలోక జీవితమే నిశ్చయంగా అసలైన జీవితం. న్యాయం, నిజాయితి మరొక కోణం ఇట్లుండెను. వారు స.అ.స. తమ తర్వాత స్వతంత్రం పొందిన తమ బానిస హ|జ్రత్ జైద్ బిన్ హారిస (రజి) కుమారుడు ఉసామా బిన్ జైద్ (రజి)ను కూర్చొనబెట్టుకొనిరి. వారు స.అ.స. పవిత్ర రమజాన్ 20వ తేదీన మక్కాలో ప్రవేశించిరి. అప్పటికే సూర్యుడు కొంచెం పైకి చేరెను.

హ|జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ గొప్ప స్థాయి అల్లాహ్ తఆలా విశిష్ట దాసులకు ప్రసాదించబడుతుంది. అది నిరాడంబరత రూపంలో ఉంటుంది. షైతాన్ ఉన్నత స్థాయి గర్వంతో కూడి ఉండెను. చూడండి! మన పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో అన్ని విధాలా వ్యతిరేకతను, దుఃఖాన్ని ఎదుర్కొంటూ ఆపదలు, కష్టాల రోజులలో తమ తల దించుకొని, సాష్టాంగం చేస్తున్నట్లే మక్కాను జయించినప్పుడు కూడ తమ తల దించుకొని, సాష్టాంగం చేస్తున్నట్లే కనిపించిరి. నేను ఏ స్థితిలో ఇక్కడి నుండి బయటికి వెళ్లానో మరల ఏ పరిస్థితిలో తిరిగి వచ్చానో వారు స.అ.స. స్మరించుకొంటుండిరి. ఫలితంగా వారి స.అ.స. హృదయం కృతజ్ఞతతో నిండిపోయెను. తద్వారా వారు స.అ.స. అల్లాహ్ తఆలా ఆస్థానంలో సస్టాంగం చేసిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. వారు స.అ.స. మక్కాలో ప్రవేశించినప్పుడు మీరు స.అ.స. ఎక్కడ నివాసముంటారు? అని ప్రజలు వారి స.అ.స.ను అడిగిరి. వారు స.అ.స. ఇట్లు ఎదురు ప్రశ్నించిరి. ఉఖైల్ మా కొరకు ఏదైనా గృహాన్ని కూడా మిగిలి ఉంచాడా? అనగా నా సమీప బంధువులు, మిత్రులు నా ఆస్తిని మొత్తం విక్రయించిరి. ఇంకా ఇట్లనిరి. మేము ఖైఫ్ బనీ కనానాలో నివాసముంటాము. మక్కాలో ఇదొక మైదాన ప్రాంతం. అక్కడ ఖురైష్, బనీ కనానా సంయుక్తంగా ఇట్లు ప్రమాణం చేసి ఉండిరి. బనూ హాషిమ్ మరియు బనూ అబ్దుల్ ముత్తలిబ్ ముహ్మద్ (దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం)ను బంధించి మాకు అప్పగించనంత వరకు, వారిని విడిచి పెట్ట నంత వరకు మేము వారితో వివాహం చేసుకోము, ఎలాంటి క్రయ విక్రయాలు జరపము.

వారు స.అ.స. పగలు కొంత సమయం తమ గుడారంలో గడిపిరి. అనంతరం వారు స.అ.స. తమ ఒంటె ఖస్వాను తెప్పించిరి, ఆయుధాలు తీసుకొని, స్వయంగా ధరించి ఒంటెపై సవారైరి. వారి స.అ.స. వెంట హజ్రత్ అబూబక్ర్ (రజి) ఉండిరి. వారు స.అ.స. వారితో మాట్లాడుతుండిరి.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ప్రవేశించినప్పుడు ఖానా కాబా చుట్టు 360 విగ్రహాలు ప్రతిష్ఠించబడెను. వాటిలో హుబుల్ అనే విగ్రహం అన్నిటికంటే పెద్దగా ఉండెను. వారి స.అ.స. చేతిలో విల్లు ఉండెను. ఒక విగ్రహం దగ్గరి నుండి వారు స.అ.స. వెళ్తున్నప్పుడు ఆ విగ్రహ కంటిలో తమ విల్లు పొడుస్తు ఇట్లనేవారు.

جَآءَ الْحَقُّ وَزَهَقَ الْبَاطِلُ ۖ اِنَّ الْبَاطِلَ كَانَ زَهُوْقًا

అనగా "సత్యం ప్రత్యక్షమయ్యెను. అసత్యం పలాయనమయ్యెను. అసత్యం పలాయనమగుటకే వుండును".

వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా వద్దకు చేరుకొనిరి, దానిని దర్శించిరి. అనంతరం వారు స.అ.స. తమ సవారీతో ముందుకు వెళ్లిరి, తమ కర్రతో హజ్రె అస్వద్ (నల్లటి శిల్పం) ను తాకి అల్లాహు అక్బర్ అనిరి. ముస్లింలు కూడా అల్లాహు అక్బర్ అని నినాదాలు చేసిరి. తుదకు మక్కా ప్రాంతం అల్లాహు అక్బర్ నినాదాలతో మార్మోగెను. తర్వాత వారు స.అ.స. అనుచరుల (రజి) ను ఆపిరి. అవిశ్వాసులు పర్వతాలపై నుండి ఈ దృశ్యాన్ని తిలకిస్తుండిరి. వారు స.అ.స. దైవ గృహం (ఖానా కాబా) చుట్టు ప్రదక్షిణలు చేసిరి. హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమ (రజి) వారి స.అ.స. ఒంటె ముకుతాడు పట్టుకొని ఉండిరి. వారు స.అ.స. తమ ఒంటె నుండి క్రిందికి దిగిరి.

మరొక కథనంలో ఇట్లు గలదు. ఖానా కాబాలోకి వెళ్లి అందులో ఉన్న ప్రతి చిత్రాన్ని తుడిచి వేయాలని హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)ను హుజూర్ స.అ.స. ఆదేశించిరి. ఖానా కాబాలోని ప్రతి చిత్రం తుడిచి పెట్టనంత వరకు వారు స.అ.స. అందులో ప్రవేశించ లేదు. వారు స.అ.స. మఖామె ఇబ్రాహీమ్ (ప్రాంతం) వద్దకు చేరుకొని రెండు రకాతులు నమాజ్ చదివినారు. అనంతరం వారు స.అ.స. జమ్ జమ్ చెలిమ వద్దకు చేరుకొనిరి. హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి) లేదా హజ్రత్ అబూసుఫ్యాన్ బిన్ హారిస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి) ఒక బకిట్ వారి స.అ.స. కొరకు తీసిరి. వారు స.అ.స. ఆ నీటిని త్రాగి, దానితోనే వుజు చూసుకొనిరి.

అనుచరులు (రజి) త్వర త్వరగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం వుజు నీటిని తమ అరి చేతులలో అందుకోసాగిరి. అనుచరులు (రజి) ఆ నీటిని తమ ముఖాలపై చల్లుకుంటుండిరి. అవిశ్వాసులు ఈ దృశ్యాన్ని తిలకిస్తుండిరి. వారు ఆశ్చర్యాణ్ణి వ్యక్త పరుస్తు ఇట్లను చుండిరి. ఇంత గొప్ప రాజు గురించి మేమెన్నడు వినలేదు, చూడలేదు.

హుబుల్ విగ్రహం క్రింద పడవేయబడినప్పుడు హజ్రత్ జుబైర్ బనిల్ అవ్వామ్ (రజి)

అబూసుఫ్యాన్‌తో ఇట్లనిరి. హుబుల్ క్రింద పడవేయబడెను. నువ్వు ఉహద్ యుద్ధం రోజున హుబుల్ పేరు చెప్పి ఎంతో అహంకారంతో దావాలు చేస్తుండివి కదా. అబూ సుఫ్యాన్ ఇట్లనెను. ఓ ఇబ్నె అవ్వామ్! ఇప్పుడా విషయాలను వదిలి పెట్టు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) దేవుని తప్ప మరో దేవుడే ఉండి ఉంటే నేడు జరిగింది జరగకపోయేది.

అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబాలో ఒక మూలకు కూర్చున్నారు. ప్రజలు వారి స.అ.స. చుట్టు గుమికూడిరి. ఈ సందర్భంన హజ్రత్ అబూబక్‌ర్ (రజి) ఖడ్గం పట్టుకొని వారి స.అ.స. వద్ద నిలబడి ఉండిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉస్మాన్ బిన్ తల్హా (రజి)ను పలిచి నా దగ్గరికి ఖానా కాబా తాళం చెవి తీసుకొని రమ్మనిరి. అతడు తన తల్లి దగ్గరికి వెళ్లగా ఆమె తాళం చెవి ఇచ్చుటకు నిరాకరించెను. హజ్రత్ ఉస్మాన్ బిన్ తల్హా (రజి) ఇట్లనిరి. నువ్వు తాళం చెవి ఇవ్వకుంటే ఈ ఖడ్గం నా కడుపు నుండి వీపును చీల్చుకొని వెళ్లును. మొత్తమ్మీద వారి తల్లి తాళం చెవి ఇచ్చి వేసెను. వారు తాళం చెవి తీసుకొని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాగా వారు స.అ.స. తాళం చెవి వారికే తిరిగి ఇచ్చేసిరి. వారే తలుపు తెరిచిరి. ఉసామా బిన్ జైద్ (రజి), బిలాల్ బిన్ రబాహ్ (రజి)ను వెంట తీసుకొని ఖానా కాబా లోపలికి ప్రవేశించిరి. ఖానా కాబా తాళం చెవి కలిగిన ఉస్మాన్ బిన్ తల్హా (రజి) కూడ తోడుగా ఉండెను. వారు స.అ.స. కాబా తలుపు మూసివేసి చాలా సమయం లోపల గడిపిరి, అక్కడ రెండు రకాతులు నమాజ్ చదివిరి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ విషయాన్ని గట్టిగా గుర్తుంచుకోండి. ఖానా కాబాలో హజ్రె అస్వద్ ఉన్నట్లే యదలో హృదయం ఉన్నది. అవిశ్వాసులు విగ్రహాలను ఖానా కాబాలో పెట్టిన కాలాన్ని అది ఎదర్కొనెను. ఖానా కాబాకు ఈ కాలం రాకుండా ఉండే అవకాశముండెను. కాని అలా జరగ లేదు! దానిని అల్లాహ్ తఆలా ఒక ఆదర్శంగా నిలుపదలచెను. మానవ హృదయం కూడ హజ్రె అస్వద్ వంటిదే. అతని యద కూడ ఖానా కాబాతో పోలి ఉంటుంది. అల్లాహ్ అనుగ్రహించితే తప్ప ఈ కాబాలో పెట్టబడినవి ఆలోచనలే. మన పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పది వేల పవిత్రుల సమూహంతో అక్కడికి వెళ్ళినప్పుడు గొప్ప నగరమైన మక్కా విగ్రహాలు ధ్వంసం చేయబడినవి. అప్పుడు మక్కా జయించబడెను. ఆయా పది వేల అనుచరులు మాజీ గ్రంథాలలో దేవదూతలనబడిరి. వాస్తవానికి వారి స్థాయి దేవదూతల వంటిదే. మానవ శక్తులు కూడా ఒక రకంగా దేవదూతల స్థాయి కలిగి ఉంటాయి. ఎందుకనగా దేవదూతల స్థాయిలో يَفْعَلُوْنَ مَا يُؤْمَرُوْنَ అని అనబడెను. ఇదే విధంగా మానవ శక్తుల ప్రత్యేకత ఏమిటనగా అవి ఆదేశించబడిన విధంగా ఆచరిస్తాయి.

మక్కా విజయం సంతర్భంన వారు స.అ.స. ఖురైష్‌లతో ఇట్లనిరి. ఓ ఖురైష్! నేను మీతో ఎలా వ్యవహరింతునని మీరు భావిస్తున్నారు. ఖురైష్ ఇట్లనిరి. ఏమి చేసినా మేలే చేస్తారు. మీరు గౌరవ సోదరులు, గౌరవ సోదరుని సంతానం. వారు సల్లల్లాహు అలైహి వసల్లర ఇట్లనిరి. వెళ్లండి! మీరందరు స్వతంత్రులు! బహిరంగ క్షమాపణ ప్రకటన విని ప్రజలు అప్పుడే సమాధుల నుండి బయటికి వచ్చినట్లు వెళ్లిరి. అనంతరం వారు ఇస్లాంను స్వీకరించడం మొదలు పెట్టిరి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి.... అవిశ్వాసులందరు బంధించబడి వారి స.అ.స. సమక్షంలో ప్రవేశపెట్టబడిరి. అప్పుడు స్వయంగా అవిశ్వాసులు తమ నోటితోనే ఇట్లు అంగీకరించిరి. మా తీవ్ర నేరాల వలన మేము మరణ శిక్షకు అర్హులం. తమరు కరుణించాలని మేము మమ్ములను సమర్పించుకుంటున్నాం. అప్పుడు వారు స.అ.స. అందరిని క్షమించిరి.

హుజూర్ అలైహిస్సలాం ఇంకో చోట ఇట్లనిరి. వారిని శిక్షించినచో అది పూర్తిగా న్యాయం,

నిజాయతి అనబడును. కాని వారు స.అ.స. తమ దయాగుణాన్ని ప్రదర్శించిరి. మహిమలే కాక ఈ విషయాలు కూడా అనుచరులను ప్రభావితం చేసెను. అందుకే వారు ముహమ్మద్ (అనగా ప్రశంసలకర్హులు) సల్లల్లాహు అలైహి వసల్లం అనబడిరి.

వారు (అ) ఇట్లనిరి. ఇటువంటి ప్రవర్తనలను మానవుడు తమలో కల్పించుకోనంత వరకు ఎలాంటి లాభం కలుగదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవర్తనలు, ఆదర్శాన్ని అనుసరించి, తమ నాయకుడిగా, మార్గదర్శకునిగా చేసుకోనంత వరకు మానవుడు అల్లాహ్ తఆలా ప్రేమను సంపూర్ణంగా తమలో కల్పించుకోలేడు.

اللهم صل على محمد وعلى آل محمد

ప్రియతమ హుజూర్ ఇట్లనిరి. మరిన్ని వివరాలు తర్వాత ప్రస్తావింతును.

ముగింపులో హుజూరె అన్వర్ సయ్యద్ మౌలూద్ అహ్మద్ గారి సతీమణి అయిన సయ్యదహ్ లుబ్నా అహ్మద్ గారి మరణ వార్త తెలిపి ఆమె సద్గుణాలను ప్రస్తావించిరి. ఆమె రాకుమారి అమతుల్ హకీమ్ బేగం గారు మరియు సయ్యద్ దాఊద్ ముజఫ్ఫర్ షాహ్ దంపతుల కోడలు. ఆమె నికాహ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహ్ చదివించిరి. అప్పుడు వారు ఉపదేశిస్తు ఇట్లనిరి. భార్యా భర్తల అనుబంధాలు వృక్షాల (grafting) అంటుల వలె ఉంటాయి. వాటిని ఆరంభంలో చాలా జాగ్రత్తగా చూడవలసిన అవసరముంటుంది. పవిత్ర ఖుర్ఆన్ సూచన ప్రకారం దానిని ఒడుదుడుకులు లేని సత్యపు దారాలతో కట్టవలసి ఉంటుంది. అప్పుడు అది రక్షించబడుతుంది. దాని బాధ్యత భార్యాభర్తలతో పాటు, వారి కుటుంబం, వారి సమాజం మరియు వారి మిత్రులపై పడుతుంది. ఎందుకనగా అనేక దుష్టత్వములు అపోహల వలన లేదా చాడీల వలన లేదా అసహనం వలన లేదా కోపం వలన ఏర్పడుతుంటాయి. వాటిని నివారించుటకు ఒడుదుడుకులు లేని సత్యం ఒక గట్టి దారంగా రుజువగును.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. బంధుత్వం కూడ ఉండెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహ్ గారి పై పదాలను గౌ॥ లుబ్నా గారు తమ బంధుత్వాలను నిలబట్టుకొను ప్రయత్నంలో గుర్తుంచుకొని పాటించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈమె నా భార్యకు వదిన కూడ అవుతారు. ఇలాగే హుజూరె అన్వర్ గౌ॥ నాజ్‌మూన్ బీబీ జుబైర్ గారి భర్త ముహమ్మద్ షఫీ గారు జర్మనీ నివాసుల మరణ వార్త తెలిపి, పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. ఇరువురి క్షమాపణ, స్థాయి అంతస్థుల పెరుగుదలకు దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِی الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -